క్లుప్తంగా

నేడు సమావేశ మందిరం ప్రారంభం

మందస: మందసలో పునః నిర్మించిన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరాన్ని బుధవారం మంత్రి సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు మంగళవారం తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గుడ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి తేజ చక్రవర్తి మల్ల

టెక్కలి: గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన కలిగి ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజచక్రవర్తి మల్ల అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బిజేహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్, బ్యాడ్ టచ్‌తో పాటు లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు వాటి అనర్థాలపై వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, న్యాయవాదులు రాజేశ్వరరావు, మధు, ఆనందరావు, ఎస్‌ఐ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 30వ వార్డు డేకురుకొండ శ్మశానం వాటిక వద్ద ప్రహరీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 15 లక్షలతో పనులు చేపడుతున్నామన్నారు. వార్డు ఇన్‌చార్జి కొవ్వూరు వినోద్‌కుమార్, 30వవార్డు కౌన్సలర్ డొక్కరి తులసి పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

కవిటి: రక్తదానం ప్రాణదానంతో సమానమని సీహెచ్‌సీ రిటైర్డ్ సూపరింటెండెంట్ సీహెచ్ లక్ష్మీనారాయణ అన్నారు. కవిటిలో ఉచిత రక్తదాన శిబిరాన్ని పరమేశ్వర ఎలక్ట్రికల్‌షాప్ ఆధ్వర్యంలో.. సోంపేటకు చెందిన ఉద్దానం బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 50 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు పాండవ శేఖర్ పాల్గొన్నారు.

సైన్సు ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి



విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి అప్పయ్యదొర రోడ్డులో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలల దినోత్సవంలో మంత్రి సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ హనుమంతు రంజినీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, పలాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చారు

● సమన్వయకర్త దువ్వాడ వాణి



సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటను నిలబెట్టుకున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గోవిందపురం సచివాలయ పరిధిలోని కాకరాపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చిన ఘనత సీఎం జగనకే దక్కిందన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, నాయకులు ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ , జె.బాబూరావు, ఆర్.రామిరెడ్డి, పల్లి శివ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుస్థిర పాలన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సుస్థిర పాలన సాధ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఆయన రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. పార్టీ జెండాలను, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



టెక్కలి గ్రామసచివాలయం-4 పరిధిలో ప్రచారం చేస్తున్న మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గండి విశ్వశాంతిరెడ్డి, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు



సోంపేట: బెంకిలిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బోర పుష్ప తదితరులు



కవిటి: బొరివంక కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ తదితరులు



టెక్కలి: జర్జంగి సచివాలయంలో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో డిస్‌ప్లేబోర్డును ఆవిష్కరిస్తున్న టెక్కలి వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త దువ్వాడ వాణి



మందస: సొండిపూడిలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సంతబొమ్మాళి: నర్సాపురంలో మాట్లాడుతున్న కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



కంచిలి: అంపురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి తదితరులు



టెక్కలి: రావివలసలో ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కృపారాణి



నందిగాం: దేవళభద్రలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి

'ఉపాధి'తో వలసల నివారణ



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మందస: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వలసల నివారణ జరుగుతుందని డ్వామా పీడీ బి.వి.చిట్టిరాజు, జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బి.లవరాజు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. మందసలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాల నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. ఉన్నచోట ఉపాధి లేకపోవడంతో వలసలు పెరుగుతున్నాయని, దీంతో ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టాయన్నారు. గరిష్ట వేతనం తనదారులకు అందేలా చూడాలన్నారు. దొంగ, బినామీ మస్టర్లు వేయవద్దని, నిజాయితీగా పని చేస్తే.. దినసరి వేతనం లభిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో ఫొటోలు అప్‌లోడ్ సక్రమంగా ఉండాలని, అప్పుడే ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుకు కొలమానంగా నిలుస్తుందన్నారు. మేట్లు కూడా పని చేయాలని ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా వేతనదారులు రెండు పూటలా పని చేస్తారన్నారు. 2022-23 సంవత్సరానికి ఈజీఎస్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీడీఏ శాఖల ద్వారా 2772 పనులకు రూ.32.94 కోట్ల నిధులు వ్యయం చేశామన్నారు. ప్రతీ పంచాయతీలో జరిగిన పనుల వివరాలను చదివి వినిపించారు. ఏపీడీ ఎస్.అమ్మినాయుడు, హెచ్‌ఆర్ మేనేజర్ శ్రవణ్, ఎస్సార్పీ బి.దాసు, ఏపీఏ బి.వి.హరికృష్ణ, ఈసీ చింతా సురేష్‌వర్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్షమాపణలు చెప్పకుంటే అడుగు పెట్టనీయం

● గౌతు శిరీషపై మంచినీళ్లపేట గ్రామస్తుల ఆగ్రహం



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ వంక రాజు, సర్పంచ్ సత్యరాజు

వజ్రపుకొత్తూరు: వైఎస్సార్‌సీపీ నాయకులు గుండాలు, రౌడీలు అంటూ పత్రికల్లో తప్పుడు రాతలు రాయించిన టీడీపీ నాయకురాలు గౌతు శిరీష క్షమాపణలు చెప్పకుంటే మంచినీళ్లపేట గ్రామంలో తిరగనీయమని వైస్ ఎంపీపీ వంక రాజు, సర్పంచ్ వంక సత్యరాజులు హెచ్చరించారు. గ్రామ సమీపంలోని సముద్ర తీరం వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వ్యక్తిగత కక్షలతో గ్రామంలో కొట్లాట జరిగితే దానికి రాజకీయాలకు ఆపాదించడం తగదన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే ఈ పని చేశారడంతో పాటు వారు గుండాలు, రౌడీలు అంటూ పత్రికలకు స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామస్తులు నిలదీస్తే బుకాయించడం శిరీషకే చెల్లిందన్నారు. గ్రామ సమస్యపై తాము నిలదీస్తే.. మంత్రే దీన్ని చేయించారని చెప్పడం శిరీషకు తగదన్నారు. ఐక్యంగా ఉన్న గ్రామంలో ఆమె రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి తగాదాలకు కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో దాదాపు 139 సార్లు పోలీస్ స్టేషన్‌లో కేసులు వేసి పంచాయతీలు నడిపిన టీడీపీ నేతలు గుండాలు, రౌడీలు కారా అని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలో అభివృద్ధి సంక్షేమపైనే దృష్టి పెట్టాం తప్పితే కక్షలకు, ప్రతీకారాలకు పోలేదని స్పష్టం చేశారు. గ్రామంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో బెల్టు షాపు నడిపి రూ. 40 లక్షలను గ్రామానికి చెల్లించాల్సి ఉండగా ఆ పార్టీ నాయకుడు నేత గుల్ల చిన్నారావు వాటిని కైంకర్యం చేశారని ఆరోపించారు. ఆ సొమ్ము గ్రామానికి చెల్లించే వరకు విడిచిపెట్టమన్నారు. శిరీష కుటుంబం మత్స్యకారులకు చేసిందని శూన్యమన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ గోసాల శంభూరావు, నాయకులు బుంగ శంకర్, జంగమయ్య, సాంభమూర్తి, కె. తులసీరావు, సీహెచ్ ఏసులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందజేత



టెబుల్ టెన్నిస్ బోర్డులతో రిటైర్డ్ ఆర్మీ అధికారి చిరంజీవి, పాఠశాల సిబ్బంది

ఇచ్ఛాపురం: పురుషోత్తపురంలోని ఆదర్శపాఠశాలకు స్థానిక విశ్రాంత ఆర్మీ అధికారి లింగం చిరంజీవి సుమారు రూ.30 వేలు విలువచేసే రెండు జతల టెబుల్ టెన్నిస్ బోర్డులు, ఆట పరికరాలను సమకూర్చారు. పాఠశాల సిబ్బందికి మంగళవారం అందజేశారు. సామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ డి.వైకుంఠరావు, హెచ్ఎం శివప్రసాద్ పాల్గొన్నను.

జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మందస: జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ కోరారు. బహడపల్లి, భేతాళపురం, హరిపురం, రట్టి, గంగువాడ, రాంపురం, బిడిమి గ్రామాల్లో మంగళవారం పర్యటించి, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు ఉద్దానంలో పండిస్తున్న జీడిపంటకు గిట్టుబాటు ధర నిర్ణయించేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. 80 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర రూ.16 వేలుగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు. 22న మర్రిపాడు గణపతినగర్‌లో జరిగే అమరవీరుల 45వ స్మారక సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గొరకల బాలకృష్ణ, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు పాతనపల్లి కుసుమ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు రాపాక మాధవరావు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలోనే సహకార సంఘాలు బలోపేతం



టెక్కలి: జెండాను ఆవిష్కరించిన దృశ్యం

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రైతు సహకార సంఘాలు బలోపేతం అయ్యాయని టెక్కలి పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం అన్నారు. టెక్కలిలో పీఏసీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం 70వ సహకార వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల రాయితీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న పీఏసీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరపతి సంఘం సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన రుణాలను అందజేయాలన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్లు బి.భుజంగరావు, జి.తేజా, సీఈఓ పీఎస్ఎన్ దాస్, సిబ్బంది నగేష్, జగన్, శ్యామ్,అమర్ పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: జెండాకు వందనం చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు మధుకేశ్వరరావు, సీఈవో జగదీశ్వరరావు

వజ్రపుకొత్తూరు రూరల్: రైతుల మేలుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పునాది వేస్తాయని వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు అన్నారు. పీఏసీఎస్‌కార్యాలయంలో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. సీఈఓ ఎ.జగదీశ్వరరావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి పీఏసీఎస్ కార్యాలయం వద్ద సహకార సంఘం జెండాను చైర్మన్ కెల్లి జగన్నాయకులు ఆవిష్కరించారు. సభ్యులు పి.రవికుమార్‌రెడ్డి, ఎం.నాగభూషణరావు, కోటబొమ్మాళి డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ ఉషశాంతి, సీఈవో మాధురి ఉన్నారు.

నందిగాం: లట్టిగాం పీఏసీఎస్‌లో అధ్యక్షుడు కురమాన బాలకృష్ణారావుతో కలిసి ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, సర్పంచ్ పోలాకి మోహనరావు,కవిటి వీరన్న ఏఓ ఆసపన్న రామారావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



టెక్కలి గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సరోజనమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ సుజాత

గ్రంథాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వక్తలు కోరారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. నిరుద్యోల కోసం పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్టు గ్రంథాలయ అధికారులు వెల్లడించారు. తొలిరోజున వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

–కాశీబుగ్గ, పలాస, ఇచ్ఛాపురం, నందిగాం, మందస, వజ్రపుకొత్తూరు రూరల్, ఇచ్ఛాపురం రూరల్, టెక్కలి, సంతబొమ్మాళి



కాశీబుగ్గ: పలాసలో గ్రంథాలయంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఎంఈవో సత్యం



ఇచ్ఛాపురం రూరల్: దొంకూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



గొల్లగండిలో అవగాహన కల్పిస్తున్న సేవాసదన్ ప్రతినిధులు

సోంపేట: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని స్ఫూర్తి సేవాసదన్ జిల్లా సమన్వయకర్త ఎం.భీష్మ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కంచిలి మండలంలోని కొల్లూరు, సోంపేట మండలంలోని గొల్లగండి గ్రామాల్లో ఆరోగ్యంపై మంగళవారం అవగాహన సదస్సులను నిర్వహించారు. పరిశుభ్రత-పరిరక్షణతోపాటు పౌష్టికాహారం కూడా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సేవాసదన్ సభ్యులు సాగర్, సందీప్తి పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

నేటి బాలలే రేపటి పౌరులని వక్తలు అన్నారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా మంగళవారం పాఠశాలల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారులు నెహ్రూ వేషధారణలో అలరించారు.



కవిటి: పెద్ద ఎర్రగోవిందపుట్టుగలో బాల్యవివాహాల నిరోధక మానవహారంలో చిన్నారులు



టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, అధ్యాపకులు



టెక్కలి రూరల్: జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ వినోద్ తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో జ్యోతులతో నెహ్రూకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు



కంచిలి: జెడ్పీ ఉన్నత పాఠశాలలో నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రుణాలు అందజేత

పలాస: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు అన్నారు. కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన బర్ల కాములమ్మకు రూ.7 లక్షలు, వంకల జయమ్మకు రూ.5 లక్షలు, మామిడిపల్లి గ్రామానికి చెందిన జడ్డే కూర్మారావుకు రూ.5 లక్షలు, నీలావతికి చెందిన గొరకల సింహాచలంకు రూ.3 లక్షలు, వంకల తాతారావుకు రూ.5 లక్షలు రుణాలను మంగళవారం అందజేశారు.

